తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు

### జిల్లా ప్రజానీకానికి డిప్యూటీ సిఎం నారాయణస్వామి శుభాకాంక్షలు



చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:

దీపావళి పండుగ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని డిప్యూటీ సిఎం నారాయణస్వామి అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా డిప్యూటీ సిఎం నారాయణస్వామి జిల్లా ప్రజానీకానికి శనివారం శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా భారతీయ పండుగలు నిలుస్తాయన్నారు. చెడుపై మంచి విజయంకు ప్రతీకగా దీపావళి జరుపుకొంటారని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు.

## చీకటిని పారద్రోలి వెలుగులు

### -మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు



దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో చీకటిని పారద్రోలి వెలుగులు నింపాలని రాష్ట్ర భూగర్భగనులు, అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగ పురస్కరించుకొని జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు వర్గ విబేధాలు మరచి సమైక్యంగా దీపావళిని జరుపుకోవాలని ఆయన కోరారు.

## విజయానికి ప్రతీక దీపావళి

### - మంత్రి ఆర్‌కె రోజా



చెడుపై మంచికి లభించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ప్రజలు సుఖ సంతోషాలతో నిర్వహించుకొంటారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. దీపావళి పండుగ పురస్కరించుకొని మంత్రి ఆర్‌కె రోజా జిల్లా ప్రజానీకానికి శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ సుఖ సంతోషాలు నింపాలని ఆమె ఆకాంక్షించారు.

## ప్రతి ఇంట్లో ఆనందం, సంతోషపు వెలుగులు నింపాలి




తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:

కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో శ్రీవారి భక్తులు, దేశ ప్రజల జీవితాలలో దీపావళి వెలుగులు నింపాలని, ప్రతి ఇంట్లో ఆనందం సంతోషం వెల్లివిరియాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు అన్ని విధాలా అభివృద్ధిసాధించాలి

### -జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి




పుణ్యక్షేత్రాలు, ఆలయాలకు నిలయమైన తిరుపతి జిల్లాప్రజలు అన్ని విధాలా అభివృద్ధిసాధించాలని, దీపావళి పర్వదినం అన్ని వర్గాల వారికి వెలుగులు సంతోషం తీసుకురావాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి ఆకాంక్షించారు. దీపావళిని సంతోషంగా జరుపుకోవాలని, బాణాసంచా జాగ్రత్తలతో కాల్చుకోవాలన్నారు. అందరి ఇళ్ళలో దీపావళి సుఖసంతోషాలు నింపాలని తెలిపారు.

## భారతీయ సంస్కృతికి ప్రతిబింబం

### - కలెక్టర్ సగిలి షన్మోహన్



చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:

దీపావళి పండుగ భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తోందని జిల్లా ప్రజానీకం దీపావళి పర్వదినంను సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు. దీపావళి పండుగు పురస్కరించుకొని కలెక్టర్ సగిలి షన్మోహన్ జిల్లా ప్రజానీనానికి శుభాకాంక్షలు తెలిపారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తులే శోభావళి అని కలెక్టర్ పేర్కొన్నారు. దీపావళి అందరీ జీవితాల్లో వెలుగులు నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## కారు ఢీకొని బాలుడు మృతి

### - చిన్నారి పరిస్థితి విషమం



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దక్షిణ్(ఫోటో)

పుత్తూరురూరల్, నవంబరు 11 ప్రభాతవార్త:

పుత్తూరు బైపాస్ రోడ్డులో స్కూటర్‌ను కారు ఢీకొన్న సంఘటనలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందగా ఏడాదిన్నర చిన్నారి, తండ్రి తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం పుత్తూరు బైపాస్ రోడ్డులో జరిగింది. సీఐ లక్ష్మీనారాయణ కథనం మేరకు... పుత్తూరు పట్టణం గేటు పుత్తూరులోని గేటు వీధికిచెందిన ఎల్లప్పన్ కుమారుడు సతీష్(35) అదే ప్రాంతానికి చెందిన భాగ్యలక్ష్మితో వివాహం జరిగింది. వీరికి దక్షిణ్(4), హరిప్రియ(ఏడాదిన్నర) వయసు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సతీష్ చెన్నైలోని ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారానికి ఒక రోజు ఇంటికి వచ్చినప్పుడు పిల్లలకు సరదాగా స్కూటీపై ఎక్కించుకుని తిప్పేవాడు. ఈ నేపథ్యంలో శనివారం కూడాపిల్లలతో కలసి బయలుదేరి పుత్తూరు బైపాస్ రోడ్డులోకి వచ్చాడు. స్థానిక కాఫీడే వద్ద కాఫీ తాగేందుకు స్కూటీని తిప్పాడు. అదే సమయంలో చెన్నై నుంచి తిరుపతి వెళుతున్న కారు ఢీకొంది. ఈ సంఘటనలో బాలుడు దక్షిణ్ మృతి చెందగా, చిన్నారి హరిప్రియ, సతీష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని పుత్తూరు ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి చెన్నైలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**గేటు పుత్తూరులో విషాదఛాయలు**

పండుగ వేళ గేటు వీధికి చెందిన బాలుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, చిన్నారి పరిస్థితి విషమంగా ఉండడం, తీవ్రంగా గాయపడిన సతీష్ ఆస్పత్రిలో ఉండడంతో గేటు పుత్తూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన బాలుడి తల్లి భాగ్యలక్ష్మి కన్నీరు మున్నీరు అవుతోంది.

## తమిళనాడు ఆర్టీసీ..ప్రైవేట్ బస్సు ఢీ

**ఆరుమంది దుర్మరణం**

**-అరవైమందికి పైగా గాయాలు..**

**కుప్పం సరిహద్దు వాణియంబాడి హైవేలో సంఘటన !!**

## సీటుకవర్ల దుకాణంలో అగ్నిప్రమాదం

### పదిలక్షల దాకా నష్టం



కుప్పంరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న వాహనాలకు సీటు కవర్లు రూపొందించే దుకాణంలో శనివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో సుమారు పది లక్షల దాకా విలువ చేసే సీటు కవర్లు కాలిపోయినట్లు దుకాణదారుడు రియాజ్ తెలిపారు. కాగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని స్థానికులు అనుమానిస్తున్నారు.

# హంసవాహనంపై అలిమేల్‌మంగ

### -ఉదయం పెద్దశేషునిపై పద్మావతీదేవి




తిరుపతి/తిరుచానూరు, నవంబర్11ప్రభాతవార్త:

శ్రీనివాసుడి పట్టపురాణి అలిమేలుమంగ కార్తీక బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి హంసవాహనంపై భక్తులకు కనువిందుచేశారు. రెండవరోజు రాత్రి అమ్మవారు బంగారుహంసవాహనాన్ని అధిరోహించి ఆలయ మాఢ వీధుల్లో ఊరేగారు. వీణాపాణిగా సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. హంస అనే పదానికి అనేక అర్థాలున్నాయి. మానససరోవరంలో హంసలు విహరిస్తాయి. పరమాత్మ యోగిపుంగవుల మనస్సరస్సులలో విహరిస్తారు. హంస స్వరూపుడైన అమ్మవారు వీణాపాణిగా దర్శనమివ్వడంతో భక్తులు పద్మావతినమోనమః అంటూ స్మరించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్‌ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్‌గణేశ్, భక్తులు పాల్గొన్నారు.

**-పెద్దశేషునిపై పద్మావతి:**

కార్తీకబ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం బద్రినారాయణి అలంకారంలో ఏడుతలల పెద్దశేష వాహనంపై పద్మావతిదేవి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనందజీవులవుతారని విశ్వాసం.



## 13 సోమవారం కేదార గౌరీ వ్రతం

శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే కేదార గౌరీ వ్రతాన్ని సోమవారం నిర్వహించుటకు ఆర్చకులు నిర్ణయించినట్లు ఆలయాధికారి కె.వి.సాగర్‌బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ పూజలు మహిళల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటబడుతుందన్నారు.ఈ ఏర్పాట్లకు సంబంధించి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, అధికారులు,అర్చకులు, వేదపం డితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏర్పాట్లకు సంబంధించి దిశ దెశ నిర్దేశం చేసారన్నారు. ఈ ఉత్సవం మహిళల మనోభావాలకు అనుగుణంగా నిర్వహిస్తారు. కాబట్టి సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని రాయలవారి మండపంలో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సుమారు పాతికేళ్ళుగా ఇక్కడ కకేదార గౌరీ వ్రతాన్ని సామూహికంగా నిర్వహిస్తున్నారు. ఇళ్ళలో నిర్వహించుకోలేని వారు ఆలయంలో పాల్గొంటున్నారు. గతంలో నోములను మహిళలు ఆలయంలోని అమ్మవారి ఆలయం వద్ద జరిపించుకునే వారు. అయితే ఈ అసౌకర్యాన్ని గుర్తించిన అప్పటి పాలకులు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ స్వర్గీయ కొండుగారి శ్రీరామమూర్తి స్థానికులు అప్పటి నాయకులతో చర్చించిన మీదట సామూహికంగా నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం ఈ వ్రతాన్ని భారీ ఎత్తున నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ వ్రతంలో పాల్గొనే మహిళలకు ఆలయం తరఫున వాయనాలు అందించటమే కాకుండా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసామన్నారు. ఆలయంలో నిర్వహించే ససేవలు, రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా జరుగుతాయని వివరించారు.ఈ నెల 17న నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినట్లు

### రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా

## సిఎం జగన్మోహన్ రెడ్డికే ఉంది

### వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి



వెంకటగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా సిఎం జగన్మోహన్ రెడ్డికే ఉందని వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి అవసరం అనే కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి పట్టణం బిసి కాలనీలో శనివారం ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని నాయకుడు సిఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై ప్రజల్లో అభిప్రాయం సేకరిస్తున్నట్లు తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాలయ్య, కమిషనర్ వెంకటరామయ్య, వైసిపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్ సుబ్బారావు, కళ్యాణి, సుజాత, వహిదా, నారాయణ, జానకిరామయ్య, నాయకులు కోటేశ్వర రావు, ప్రసాద్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వరినాట్లకు సంసిద్ధం



పంట పొలాలను వరినాట్లకు సిద్ధం చేస్తున్న దృశ్యం

దొరవారిసత్రం, నవంబర్ 11 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలోని వెదురుపట్టు, తనయాలి, బూదూరు, చందనముడి, మినమనముడి తదితర గ్రామాల్లో వరినాట్లకు పంట పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఆశించిన స్థాయిలో వర్షం కురవకపోవడంతో బోర్ల, గుంటల్లోని నీటితో అక్కడక్కడ పంట పొలాలను చదును చేసి ఆ పొలాల్లో వరినాట్లకు రైతులు ఏర్పాట్లు చేస్తున్నారు. బిపిటిలు, ఎన్ఎల్ఆర్‌లు, తదితర రకాల వంగడాలను నారు పోసి 30 రోజులు పూర్తవుతుండటంతో రైతులు పంట పొలాల్లో వరి నాట్లకు సిద్ధం చేసినా వరుణుడు కరుణించకపోవడంతో ఆకాశం వైపు చూస్తున్నారు. ఉన్న కొద్దిపాటి నీళ్లతో వరినాట్లు వరినాట్లకు సిద్ధం చేస్తున్నారు.

## ‘పూర్ణాహుతి’

### కన్నుల పండువగా స్నపన తిరుమంజనం ముగిసిన కల్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు




చంద్రగిరి, నవంబర్ 11 ప్రభాతవార్త:

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలలో శనివారం ఆగమోక్తంగా పూర్ణాహుతి నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. ఆలయ వైఖాసన ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఆలయ అర్చకులు నారాయణాచార్యులు చేతుల మీదుగా పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించారు. యాగశాల వద్ద వైధిక కార్యక్రమాల అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో విశేష అభిషేకం గావించి స్నపన తిరుమంజనం కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు.

భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తిరుచ్చిపై తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలో వైధిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలను ముగించారు. తదుపరి కుంభసంప్రోక్షణ, ఆచార్య బహుమానం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాథ్, సూపరింటెండెంట్ నర్రా మునిచెంగల్రాయులు, అర్చకులు శ్రీనివాసాచార్యులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

### దీపావళి వేళా

## ఎదురుచూపులే !

### అందని వేతనం.. గడవని జీవనం

కోట,నవంబర్ 11 ప్రభాతవార్త

ఒకటో తారీఖు వస్తుందంటే చాలు వేతనాలు వస్తాయని ఉద్యోగులు ఆశతో ఎదురు చూస్తుంటారు. వారం.. పది రోజుల ఆలస్యమైతే కొంచెం ఆందోళన చెందుతారు.ఆలాంటిది నెలల తరబడి ఇవ్వకపోతే .. వారి జీవనం కష్టతరమే ..అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు.దీపావళీ పండగకు అయినా జీతం ఇస్తారాని వారు ఏంతో ఆశగా ఎదురు చూశారు,రానీ నిరాశే మిగిలిందని వాపోతున్నారు. వ్యవసాయశాఖకు అనుబంధంగా పని చేసే ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది.వీరికి ఏనిమది నెలలగా జీతాలు ఇవ్వడం లేదు. దీంతో అధికారులను అడగలేక. ఆందోళన చేపట్టలేక అప్పులు చేసి కుటుంబ పోషణను నెట్టుకొస్తున్నారు.రైతులను పోలాల్లో అన్ని విధాలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఆబాధ్యతలన్నీ సిబ్బందే చూసుకోవాలి. పెట్టుబడులు, దిగుబడులు ,రసాయన ఎరువులు వల్ల కలిగే అనర్దాల, సేంద్రియ ఎరువుల వినియోగం ,విత్తన శుద్ధి జీవామృతాల తయారీ తదితర అంశాల పై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి. వివిధ గ్రామాల్లో పర్యటించాల్సి ఉంటుంది. ప్రస్తుతం రవాణా ఖర్చులు కూడా లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి జీతాలు తప్ప ఇతర ప్రోత్సాహకాలేవీ ఉండవు.ఉమ్మడి జిల్లాలో 500 మంది విధులు నిర్వహిస్తున్నారు.తమకు సకాలంలో పెండిగ్‌లో ఉన్న బకాయిలు ఇచ్చి ఆదుకుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సిఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్



కుప్పం(రామకుప్పం), నవంబర్ 11 ప్రభాతవార్త

సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. శనివారం రామకుప్పం మండలం మణీంద్రం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన పార్టీ పతాకావిష్కరణ చేశారు. సిఎం జగన్ పాలనలో ప్రతి కుటుంబం ఏదో ఓ రూపంలో లబ్ది పొందిందన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న సిఎం జగన్‌ను మరోమారు ప్రజలు ఆదరించాలని అలాగే కుప్పం ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని భరత్ కోరారు. అనంతరం మణీంద్రం గ్రామంలో పల్లెనిద్ర చేపట్టారు. కార్యక్రమాల్లో మండల కన్వీనర్‌బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.



## 2.59 లక్షల విలువ చేసే టపాకాయలు సీజ్

పెద్దపంజాణి, నవంబర్ 11 ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా టపాకాయలు నిల్వ ఉంచి విక్రయాలు సాగిస్తున్న ఇద్దర్ని అరెస్ట్ చేసి వారి నుంచి 2.59లక్షల విలువ చేసే టపాకాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై టి. శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని నిడిగుంట గ్రామంకు చెందిన చిన్న రెడ్డెప్ప, పిఆర్ కిరణ్‌కుమార్ అనే వ్యక్తులు అధిక లాభాలు వస్తాయనే ఆశతో తమిళనాడులోని హోసూరు నుంచి అక్రమంగా టపాకాయలు తెచ్చి ఇళ్ల వద్ద విక్రయిస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. టపాకాయలను స్వాధీనం చేసుకుని ఇద్దర్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## తెదేపా జిల్లా కమిటీలో ముగ్గురికి స్థానం



గంగవరం, నవంబర్ 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ కమిటీలో పలమనేరుకు చెందిన ముగ్గురికి స్థానం లభించింది. గంగవరం మండలంకు చెందిన రెడ్డివారి అమరనాథరెడ్డి (పల్లెరుచులు)ను జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా నియమించారు. అలాగే జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా గంగవరంకు చెందిన ప్రముఖ న్యాయవాది ఎల్.భాస్కర్, జిల్లా లీగల్ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పలమనేరుకు చెందిన న్యాయవాది షరీఫ్‌లను నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అవకాశం కల్పించిన పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంకు తమవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

**కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**

## తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన

యర్రావారిపాలెం,నవంబరు10ప్రభాతవార్త

మండల పరిదిలో నమోదు అయిన దొంగ ఓట్లును తొలగించాలని మండల తెదేపా, జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు శుక్రవారం తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. దొంగ ఓట్లు తొలగించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. నకిలీ ఫారం6,7లను దరఖాస్తు చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని హశీల్దారు దస్తగిరియ్యకు వినతి పత్రాన్ని అందజేశారు.

## షుగర్,బిపిలు తరిమి కొట్టాలంటే..నడకే శరణ్యం

-డాక్టర్ ప్రభాకర్

పుంగనూరు,నవంబర్ 11 ప్రభాతవార్త :




ఆధునిక యాంత్రిక జీవనంలో శరీరానికి ఎటువంటి శ్రమను ఇవ్వకపోవడంతోనే షుగర్, బిపిలు బారినపడుతున్నారని, వీటిని తరిమికొట్టాలంటే నడక,యోగాలే ప్రధాన ఆయుధాలని దక్షిణభారతదేశంలోనే ప్రముఖ చక్కెరవ్యాధి నివారణ నిపుణులు డాక్టర్ ప్రభాకర్ అన్నారు. శనివారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో షుగర్,బిపి నివారణ,చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్‌ప్రభాకర్,డాక్టర్ విజయకుమారి దంపతులు శిబిరంలో ప్రధానంగా పాల్గొన్నారు. డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ ఒకప్పుడు పట్టణాలలోనే చక్కెరవ్యాధిగ్రస్తత అధికంగా ఉండేదని,కానీ నేడు గ్రామాలలో కూడా ఈరెండు వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. దీనికి కారణం శ్రమ కొరవడమే అన్నారు. డాక్టర్ శరత్‌కుమార్ మాట్లాడుతూ ఈరెండు వ్యాధుల నివారణకు యోగా,నడక,వ్యాయామం అలవాటు చేసుకోవాలన్నారు. ఈశిబిరంలో 200పైగా ప్రజలు పాల్గొని పరీక్షలు చేసుకున్నారు. ప్రజలు ఉచితంగా మందులు సరఫరాచేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు అనిల్‌కుమార్,కార్యదర్శి సిఎస్ రాజారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న కర్నాటక హైకోర్టు జడ్జి

కాణిపాకం, నవంబర్ 11 ప్రభాతవార్త:



కర్నాటక రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ నటరాజ్ శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

కుప్పం, నవంబర్ 11 ప్రభాతవార్త




విద్యార్థులు కాలాన్ని వృధా చేయక కష్టపడి చదవాలని స్థానిక ఐఆర్ఎం డిగ్రీ కాలేజ్ ఛైర్మన్ బిఎం దయానిధి సూచించారు. శనివారం కళాశాలలో ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలన్నారు. సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా బహుమతులను అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సిసి కెమరాలు బారిగేడ్లు ధ్వంసం

చౌడేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త



సిసి కెమరాలు, బారిగేడ్లను ధ్వంసం చేసిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. శెట్టిపేట సర్పంచు ఓబుల్‌రెడ్డి కథనం మేరకు...చౌడేపల్లి–పలమనేరు ప్రధాన మార్గంలో శెట్టిపేట స్టేజీవద్ద మూడురోడ్ల కూడలి వుంది. ఈ కూడలిలో స్థానిక పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ నిమిత్తం బారిగేడ్లనేర్పాటు చేసారు. అంతే కాకుండా వినాయకుని దేవస్థానం సమీపంలోని విద్యుత్ స్తంభానికి సిసికెమరాలనమర్చారు. శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుపైవున్న బారిగేడ్లను సమీపంలోని పొలాల్లోకి పడేసి, సిసి కెమరాలను ధ్వంసం చేసినట్లు సర్పంచు ఓబుల్‌రెడ్డి తెలిపాడు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## శాస్త్రసోక్తంగా కమలాంజనేయస్వామికి ఆకుపూజ

చౌడేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త

స్థానిక కమలాంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ఆకుపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానార్చకుడు వశిష్టాచార్యులచే ఉదయాన్నే స్వామివారికి విశేషాభిషేకం, ఆకులతో అలంకరణగావించారు. భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## వైఎస్సార్ కంటి వెలుగు అద్దాల పంపిణీ

సదుం,నవంబరు11ప్రభాతవార్త



మండల పరిదిలోని జోగివారిపల్లెలో వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద కంటి పరీక్షలు చేయించుకున్న 30 మందికి శనివారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జరిగిన వైద్యశిబిరాల్లో కంటి పరీక్షలు చేయించుకుని అర్హులైన వారికి అద్దాలు అందించారు. చెరకువారిపల్లె పిహెచ్‌సీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, ఏఎన్ఎం నాగరత్నమ్మ, ఆశ వర్కర్లు వనజ, లక్ష్మీదేవి, సంధ్యారాణిలు పాల్గొన్నారు. త్వరలో మిగిలిన వారికి అద్దాలు పంపిణీ చేస్తామని చెప్పారు.

## ప్రతి ఇంటికి వెళ్లి నమోదు తప్పని సరి చేయాలి

సదుం,నవంబరు11ప్రభాతవార్త



ప్రతి ఇంటికి వెళ్లి నమోదు తప్పని సరిగా చేయాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిదిలోని జాంద్రపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైకాపా కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలను తుచ తప్పకుండా పాటించాలన్నారు. వారు ఇచ్చిన ఫార్మెట్ ప్రకారం ప్రతి ఇంటిలోను అందరితో మాట్లాడాలన్నారు. ప్రశ్నలను అడిగి సమాధానాలను ప్రజలనుంచే రాబట్టాలన్నారు. ఎవరూ సొంతంగా నమోదు చేయకూడదని చెప్పారు. ప్రతి ఒక్కరు వీలైనంత ఎక్కువ సేపు ఇళ్లలో గడిపి వారితో కలిసి మెలసి పార్టీ స్థితిగతులపై చర్చించాలని అనంతరం వారికి నమస్కారం పెట్టి కృతజ్ఞతలు చెప్పి రావాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, మండల వైకాపా ఇన్‌చార్జి రెడ్డెప్పరెడ్డి, సర్పంచి ఉషారాణి, ఎంపీటీసీ ఆనంద, ఉపసర్పంచి బాబురెడ్డి, కోఆప్షన్ మెంబరు ఇమ్రాన్, సచివాలయ కన్వీనర్లు రమణ, షబ్బీర్, మాజీ సర్పంచి సయ్యద్‌భాషా, బోయకొండఆలయకమిటీసభ్యుడుభాస్కరరెడ్డి, వైకాపానాయకులుడాక్టర్‌ఇందాద్, దామోదర, మల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఎంఎల్‌ఓబావాజీ, వార్డుసభ్యులు, వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవులపల్లె అవార్ అవార్డ్సు

యర్రావారిపాలెం,నవంబరు11ప్రభాతవార్త

మండల పరిదిలో 2022–23వ సంవత్సరంలో పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన పాఠశాలకు, విద్యార్థులకు శుక్రవారం దేవులపల్లె అవార్డ్సును అందజేశారు. లండన్‌లో నివాసం ఉంటున్న ఊటుకూరి వారిపల్లెకు చెందిన దేవులపల్లె నాగరాజరెడ్డి ఆయన తండ్రి దివంగత దేవులపల్లె రామచంద్రారెడ్డి గుర్తుగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు దేవులపల్లె అవార్డులను అందజేస్తున్నారు. ఈమేరకు ఉత్తమ ఫలితాలు సాధించిన పెద్దమల్లెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.శశిప్రియకు మొదటి బహుమతి కింద రూ.15వేలు అందజేశారు. అదేవిధంగా ద్వితీయ బహుమతికింద రూ.10వేలను యం. యువకుషోర్, మూడవబహుమతిగా కే.వేదవతికి రూ.10వేలను, ప్రశంశాపత్రాలు, షీల్డులను అందజేశారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## అధికారుల నిర్లక్ష్యం సమస్యల ఉత్పన్నం

వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

వెంకటగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త



కొందరి అధికారుల నిర్లక్ష్యం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం ఏడవ వార్డు ఎన్టీఆర్ కాలనీలో ఆయన మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడవ వార్డులో రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం పెట్టి సిమెంట్ రోడ్డు వేయడం ఎంత వరకు సబబు అని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. స్తంభాన్ని పక్కకు జరిపి రోడ్డు వేసి ఉండోచ్చు కదా అని మున్సిపల్ అధికారులకు సూచించారు. సైడ్ కాలువలో పూడిక ఎందుకు తీయడం లేదని కమిషనర్లను ప్రశ్నించారు. సమస్యలు పట్టించుకోకపోవడం వల్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. డ్రైనేజీ కాలువ లేనందువల్ల ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తెలపగా సమస్య పరిష్కరిస్తానన్నారు. వైసిపి జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పట్టణ వైసిపి అధ్యక్షులు ఢిల్లీ బాబు, కౌన్సిలర్లు, గోపాలకృష్ణ, సుబ్బారావు, నారాయణ, కళ్యాణి, పూజారి లక్ష్మి, నాయకులు కోటేశ్వర రావు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

ఎస్ఎస్ఆర్ నాయుడు

బాలాయపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. భారత గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను అందజేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ఆర్ నాయుడు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, బిజేపి నేతలు మల్లీశ్వరి చౌదరి, నీలకంఠ మురళి పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల కనెక్షన్‌లు ఉచితంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా అవసరమైన అర్హులైన వారుగ్యాస్ ఏజెన్సీలలో తగిన ధ్రువపత్రాలు అందజేసి ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందవచ్చునని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం క్రింద 25 లక్షల ఇళ్ళు నిర్మించమని మంజూరు చేస్తే, వైసిపి ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని ఆరోపించారు. ప్రధాని మోడీ రాష్ట్రాన్ని, దేశాన్ని అగ్రపథంలో నడిపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఓట్లు వేసే సమయంలో ప్రలోభాలకు లొంగవద్దు. కులతత్వ పార్టీలు పేదలను పట్టించుకోవడం లేదు. బిజేపి పార్టీ కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## నేదురుమల్లి హయాంలో అభివృద్ధి శూన్యం

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త

నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం 8వ వార్డు పెరియవరంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. పరివారం గ్రామానికి చెరువు కట్టపై గతంలో మాజీ సిఎం జనార్ధన్ రెడ్డి మాజీ మంత్రి రాజ్యలక్ష్మి కూడా రోడ్డు వేయించలేదని తాను వేయించినట్లు చెప్పారు. తాను అభివృద్ధి చేసినట్లు ఎవరు చేయలేదని తెలిపారు. 10 నెలల కాలంలో నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నేను ఎంతో అభివృద్ధి చేశాను గొప్పలు చెబుతున్నారని తాను చేసిన అభివృద్ధిని చూపిస్తానని ఆయన ఏమి అభివృద్ధి చేశారు చేపించాలని చాలెంజ్ చేశారు. పట్టణంలో చెత్తా చెదారంతో అస్తవ్యస్థంగా ఉందన్నారు. మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పై సిఎం జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారన్నారు. 2024 సంవత్సరంలో తెలుగు దేశం అధికారంలోకి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వర రావు, తెలుగు యువత ఉపాధ్యక్షులు కెవికె ప్రసాద్ నాయుడు, సత్యనారాయణ, నరసింహులు, చెంగారావు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం గూడూరులోని ఆర్అండ్‌బి అతిధి గృహం ప్రాంతంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ మైనారిటీలు, క్రైస్తవులు, హిందువులు మహనీయుల విగ్రహాలు పెట్టాలని కోరారని వెంటనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు ఎమ్మెల్యే ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని, ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని విజయకుమార్, బొమిడి శ్రీనివాసులు, అజీజ్ ఖాన్, అన్నం మురళి, సతీష్ రెడ్డి, భాస్కర్ గౌడ్, సురేష్ రెడ్డి, సాయి, అహమ్మద్ భాష, ఇమ్రాన్, షరీఫ్, మదర్ తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడను జయప్రదం చేయండి

సిఐటియు తిరుపతి జిల్లా ఆటో కార్మికుల సంఘం అధ్యక్షులు బివి రమణయ్య

గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని ఆటో స్టాండ్‌లో చలో విజయవాడ సంబంధించిన స్టిక్కర్లను శనివారం గూడూరు పట్టణంలో ఉన్న ఆయా స్టాండ్‌లో అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య చలో విజయవాడకు సంబంధించిన స్టిక్కర్లను ఆటోలకు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలైనటువంటి ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, పెట్రోలు, డీజిల్ ధరలు, నిత్యావసర ధరలు అనేక రకాలుగా ప్రజలపై భారాలు మోపుతూ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలను, ప్రజల యొక్క డిమాండ్లను, ప్రజా ప్రణాళికగా సిపిఎం పార్టీ ముందుకు తీసుకువచ్చిందన్నారు. ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని నవంబర్ 15వ తేది విజయవాడలో భారీ బహిరంగ సభ , ర్యాలీ నిర్వహించబడుతుందని, సిపిఎం పార్టీ చేపట్టిన ఈ ప్రజా రక్షణ భేరి కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు, అభిమానులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పట్టణ సహాయ కార్యదర్శి బి. రమేష్, మార్కెట్ స్టాండ్ అధ్యక్షులు వి. కోటయ్య, పట్టణ కమిటీ సభ్యులు ఎస్కే మున్నా, ఎస్కే రఫీ, కాసిం భాయ్, ఎస్కే ఆసిమ్, ఆర్. శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఓం శ్రీసాయి రాం వృద్ధ ఆశ్రమం నందు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతగా మెడనూరు సురేష్ రెడ్డి, శాంతి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, గ్రానైట్ ప్రభాకర్, ప్రభాకర్, కోట వెంకటేశ్వర్లు, వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కృష్ణా రెడ్డి, ప్రసాద్, నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్లు వితరణ

గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి స్టేడియంలో క్రీడాకారులకు 50 వేల రూపాయితో క్రికెట్ కిట్లును ఎమ్మెల్యే వరప్రసాద్ రావు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి అంటే శరీరాన్ని కంట్రోల్లో ఉంచుకునే వారే ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు. గ్రౌండ్ నందు నిత్యం వాకింగ్ చేసేటటువంటి వారందరూ చాలా ఆరోగ్యంతో ఉన్నారన్నారు. గ్రౌండ్ నందు ఒక పక్కన స్కేటింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని గ్రౌండ్ నందు వాకింగ్ చేస్తున్న మహిళలకు వాష్ రూమ్స్ ఏర్పాటు చేస్తామని, గ్రౌండ్ నందు వాకింగ్ చేస్తున్నటువంటి వాకర్స్, క్రీడాకారులు కోరిన విధంగా ఇంకా ఎప్పటికీ గ్రౌండ్ నందు టపాసుల అంగళ్లు పెట్టకుండా ఉండే విధంగా ప్రభుత్వం నుండి జీవో తీసుకువస్తానని తెలిపారు. ఈయన వెంట పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, గూడూరు రూరల్ మండలం ఎంపిపి గురవయ్య, సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, కొండూరు సునీల్ రెడ్డి, వైసిపి నాయకులు మహేంద్ర యాదవ్, కొట్టు అశోక్, పలువురు ప్రముఖులు, క్రీడాకారులు ఉన్నారు.

## కృష్ణపిళ్లై సేవలు చిరస్మరణీయం

కోట, నవంబర్ 11 ప్రభాతవార్త

కోటలో దివంగత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కృష్ణపిళ్లై 20వ వర్ధంతి సందర్భంగా శనివారం కోట పంచాయతీలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన కుమారుడు బాలు, గోపి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగంలో 30 సంవత్సరాల పాటు పనిచేసి ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారని, ఆయన దగ్గర చదువు నేర్చుకున్న వారు పెద్ద పెద్ద ఉద్యోగులుగా ఉన్నత రంగాల్లో ఉన్నారని చెప్పారు. ఆయన భౌతికంగా లేకపోయినా విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## విద్యుత్ స్తంభం పడి చిన్నారికి గాయాలు

కోట, నవంబర్ 11 ప్రభాతవార్త

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలోని పొలాల్లో చెట్లను తొలగిస్తున్న క్రమంలో ఆ చెట్లు విద్యుత్ స్తంభంపై పడటంతో ఒక్కసారిగా ప్రమాదం చోటుచేసుకుంది. పొలాల్లో ఉంటున్న నవీన్ అనే ఆరేళ్ల చిన్నారి విద్యుత్ స్తంభం కింద పడి నలిగిపోయాడు. హుటాహుటిన కోటలోని ఓ ఆసుపత్రికి తీసుకు రాగా, అక్కడ చిన్నారి పరిస్థితి విషమించడంతో నెల్లూరుకు తరలించారు.

## ఎర్రచందనం దుంగలు పట్టివేత

కోట, నవంబర్ 11 ప్రభాతవార్త

కోట మండలం రాఘవాపురం గ్రామం వద్ద నాలుగు ఎర్రచందనం దుంగలను అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. ఇటీవల సూళ్లూరుపేట ప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా పోలీసులు కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా కోట మండలం రాఘవాపురంలో కూడా ఎర్రచందనం దాచిపెట్టినట్లు తేలింది. ఈ క్రమంలో అటవీశాఖ పోలీసులు రాఘవాపురం గ్రామానికి వచ్చి నాలుగు ఎర్రచందనం దుంగలతో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

## పురస్కార గ్రహీతకు ఘన సత్కారం

కోట, నవంబర్ 11 ప్రభాతవార్త



కోటలోని శ్రీప్రగతి ఆసుపత్రిలో సువర్ణగంట కంకణధారుల పురస్కార గ్రహీతలకు శనివారం ఘనసత్కారం జరిగింది. హైదరాబాద్‌లోని సర్ సివి రామన్ అకాడమి ఆధ్వర్యంలో హరిహర కళాభవన్‌లో 7 రాష్ట్రాల నుంచి ఎంపిక చేయబడిన వివిధ రంగాల్లోని ప్రముఖులకు సువర్ణగంట కంకణధారణ బిరుదు ప్రదానంతో పాటు ఘన సత్కారాన్ని స్వీకరించిన పివిఎస్ నారాయణరావు, డాక్టర్ దివ్యప్రియ, పసుపులేటి కిషోర్, శ్రీనివాస్, యుగంధర్, రమా కల్యాణి, సురేంద్రరెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కృష్ణ ప్రసాదాచార్యులు, రామిశెట్టి, దివ్య మురళీకృష్ణ చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివి అనంతబాబు, సత్కార గ్రహీతల గురించి వివరించారు. నరేష్, సాయిబాబా, మునస్వామిరెడ్డి, మోహన్‌రెడ్డి, చలపతి స్వామి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, డాక్టర్ ఆసిఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

- ఓజిలి ఎస్ఐ దారం ఆదిలక్ష్మి

ఓజిలి, నవంబర్ 11 ప్రభాతవార్త

ఓజిలి మండల పరిధిలో బాణాసంచా సామగ్రి విక్రయాలకు సంబంధించి అనుమతులు తప్పనిసరి అని ఎస్ఐ దారం ఆదిలక్ష్మి స్పష్టం చేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బాణాసంచా విక్రయించే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని కోరారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఇళ్లు, దుకాణాలు, జనసంచారం ఉండే ప్రదేశాల్లో బాణాసంచా నిల్వ చేసినా, అనుమతులు లేకుండా విక్రయించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓజిలి మండల ప్రజలకు ఆమె దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరువు కనపడడం లేదా జగనన్నా?

శ్రీకాళహస్తి, నవంబర్ 11 ప్రభాతవార్త

అపలే అంతమాత్రంగా ఉన్న రాష్ట్ర ప్రజల జీవితాలను మరింత ఇబ్బందుల్లో నెట్టే విధంగా ప్రతికూల వాతావరణం పరిస్థిఉతులు ఏర్పడి వ్యవసాయ రంగానికి మూలధారమైన నీటిజాడ లేక రాష్ట్రం తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితుల్లోకి నెట్టివేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌రెడ్డికి రాష్ట్రంలో కరువు కనపడడం లేదా అని తెదేపా



వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్‌రవి మరియు తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్‌రావులుప్రశ్నించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో కానీ ఇటు రబీ సీజన్‌లో కానీ ఎన్నడూ లేని విధంగా అత్యంత కనిష్టస్థాయిలో వర్షపాతం నమోదైన విషయానిన భారత వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావం కారణంగా నెలకొన్న కరువు ప్రాంతాలను గుర్తించడంతో తీవ్రమైన నిర్లక్ష్యం చేయడం దారుణమని ఆరోపించారు. మరో ఏడాది పాటు ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని నిపుణులు చేస్తున్న హెచ్చరికలను పరిగణలోక తీసుకుని ప్రభుత్వం తగిన కరువు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో మునిరాజయాదవ్, భాస్కర్, మణి, సునీల్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## బిజె ప్రసాద్‌కు సాహిత్య అకాడమీ అవార్డు

శ్రీకాళహస్తి, నవంబర్ 11 ప్రభాతవార్త

విజయవాడలోని ఎపి రాష్ట్ర క్రైస్తవ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఎపి రాష్ట్ర లిటరసీ అకాడమీ



ఆధ్వర్యంలో పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బిజె.ప్రసాద్ కు వైద్య సేవారత్న జాతీయ అవార్డు పొందిన శ్రీకాళహస్తి పట్టణ వంశ పారంపర్య వైద్య నిపుణులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర మాజీ రాష్ట్ర కార్యదర్శి బిజెప్రసాద్‌కు ప్రశంసాపత్రంతో పాటు మెమొంటోను అందించారు. ఈసందర్భంగా పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, మిత్రబృందం ఆయన్న అభినందించారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి-యువతకు ఉపాధి

రాష్ట్ర కార్యదర్శి చలపతినాయుడు

తొట్టంబేడు, నవంబర్ 11 ప్రభాతవార్త

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి జరగడంతో యువతకు ఉపాధి కలుగుతుందని రాష్ట్ర కార్యదర్శి



గాలిచలపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడులు అన్నారు. శనివారం మండలంలోని పొయ్యపంచాయతీ రౌతుసూరమాల, లింగమనాయుడుపల్లి పంచాయతీల్లో బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యమ్రంలో భాగంగా గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికి తిరిగి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి వంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి పత్రాలు అందించి చంద్రబాబునాయుడు మచ్చలేని మహానాయకుడుగా వెలుగొంది ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించడం తధ్యమన్నారు. గడచిన నాలుగున్నరేళ్ళలో రాష్ట్రాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని త్వరలోనే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీలు ఉమ్మడిగా కలసి పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో కన్నలిరత్నయ్య, ఘట్టమనేని శంకర్‌నాయుడు, సునీల్‌కుమార్, సునీల్‌కుమార్, వెంకటయ్య, అంకయ్య, శ్రీను, నీలమ్మమ, వెంకటేషయ్య, లక్ష్మమ్మ, సుబ్బమ్మ, గుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆటోలు మంజూలు

– డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ

చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:



జిల్లాలో ఉన్నతి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లో అర్హత కల్గిన 12 మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆటోలు మంజూరు చేసినట్లు డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ శనివారం తెలిపారు. ఈ మేరకు డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల ద్వారా ఈ ఆటోలను మహిళలకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్దిదారులకు ప్రస్తుతం సెర్ఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో ఆటోలు ఎలా నడపాలనే విషయంపై రవాణా శాఖ అధికారులతో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఆటోలో ఎదైనా సాంకేతిక లోపం నెలకొంటే ఎలా పరిష్కరించుకోవాలనే విషయంపై బజాజ్, అప్పి ఆటోల సంస్థల ప్రతినిధులతో లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. లగేజ్ ఆటోలతో పాటు ప్రయాణీకులు తరలించే ఆటోలను సైతం లబ్దిదారులకు వడ్డీ లేని రుణాల కింద పంపిణీ చేస్తామన్నారు. విజయవాడలో శిక్షణ పూర్తి చేసుకొన్న అనంతరం లబ్దిదారులకు నేరుగా వారి ఇంటి వద్దకే ఆటోలను అప్పగించడం జరుగుతుందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమంను లాంఛనంగా డిసెంబర్ 6న ప్రారంభించనున్నారని ఆమె పేర్కొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం

చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:



దేశానికి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి చిన్నారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో శనివారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 130వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి చిన్నారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. మైనార్టీలు మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండానే టపాకాయల దుకాణాలు

– చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:

ఎక్కడైనా దీపావళి పండగను పురస్కరించుకొని టపాకాయలను విక్రయించే విషయం ప్రమాదంతో కూడుకొన్న పని. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా భారీ ప్రాణ, ఆస్తి నష్టం జరుగుతాయి. ఈ విషయం గత కొన్నేళ్ళుగా దీపావళి పండుగ సందర్భంగా జరిగే ప్రమాదాలు మన కళ్ళ ఎదుటే కన్పిస్తున్నాయి. అయితే జిల్లా కేంద్రం చిత్తూరులో మాత్రం కొంతమంది అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అధికారులు నిర్ధేశించిన ప్రదేశంలో టపాకాయల విక్రయాలు చేస్తున్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దీపావళి పండుగ పురస్కరించుకొని టపాకాయలు విక్రయించుకోవడానికి ఆర్డీఓ 33 దుకాణాలకు అనుమతి మంజూరు చేశారు. దీపావళి పురస్కరించుకొని టపాకాయలు విక్రయించుకోవాలంటే వ్యాపారులు టపాకాయల విక్రయాలు సీజనల్ లైసెన్స్ పొందివుండాలి. ఈ సీజనల్ లైసెన్స్ పొందాలంటే దుకాణదారులు మొదట మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ వారికి నిర్ధేశించిన మేరకు ఫీజులను ఛలానుల రూపంలో చెల్లించాల్సివుంటుంది. ఆపై రెవెన్యూ, పోలీసు, ఫైర్ శాఖల అధికారులు కలిసి టపాకాయల విక్రయించే స్థలంను ఖరారు చేయాలి. ఇలా స్థలం ఖరారు అయిన అనంతరం దుకాణదారులు పోలీసు, ఫైర్, రెవెన్యూ శాఖల నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకొని మీసేవా కేంద్రాల్లో నిర్ధేశించిన రుసుం చెల్లించి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తులను రెవెన్యూ డివిజనల్ కార్యాలయ అధికారులు పరిశీలించి అర్హులైన టపాకాయల విక్రయదారులకు తాత్కాలిక లైసెన్స్‌ను మంజూరు చేస్తారు. ఈ లైసెన్స్‌తో టపాకాయల విక్రయదారులు ఆర్డీఓ కార్యాలయం నిర్ధేశించిన రోజుల్లో అధికారులు నిర్ధేశించిన ప్రదేశంలో టపాకాయలు విక్రయించుకోవాల్సివుటుంది. అయితే చిత్తూరు నగర పరిధిలో ప్రస్తుతం మార్కెటింగ్ యార్డులో టపాకాయల విక్రయాల కోసం దుకాణాలకు అనుమతి ఇచ్చారు. పోలీస్, రెవెన్యూ, ఫైర్ కార్యాలయాల్లో సీజనల్ టపాకాయల విక్రయ లైసెన్స్ కోసం 34 మంది నోఅబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకొని ఆర్డీఓ కార్యాలయంకు మీసేవలో చలాను కట్టి దరఖాస్తులు చేసుకొంటే వీటిని అధికారులు పరిశీలించి మంజూరు చేశారు. అయితే చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో దీపావళి సందర్భంగా 40కి పైగా టపాకాయల విక్రయాల దుకాణాలు ఏర్పాటు చేశారు. వీరిలో కొంతమంది ఎలాంటి అనుమతులు అధికారుల నుండి తీసుకోకుండా నేరుగా దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో ఎదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారనే విషయంపై అధికారులకే స్పష్టత లేకుండా పోతుంది. ఇకనైనా అనుమతులు లేకుండా టపాకాయలు విక్రయాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకొని నియమ నిబంధనల మేరకు టపాకాయల విక్రయాలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకొంటారని ఆశిద్దాం.

## ఫలితం లేని ఓటర్ జాబితాను విడుదల చేశారు

టిడిపి నాయకుడు కంకణాల రజనీకాంత్ నాయుడు

తిరుపతి టౌన్, నవంబర్ 11, ప్రభాతవార్త



ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ ఫలితం లేని ఓటర్ జాబితాను తయారు చేసి విడుదల చేశారని టిడిపి నాయకులు కంకణాల రజనీకాంత్ నాయుడు విమర్శించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిఎల్ఓలు ఓటర్ జాబితా పరిశీలనలో అధికార పార్టీకి తలొగ్గి పని చేశారని, దానివల్లనే డబల్ ఎంట్రీ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు, శాశ్వతంగా అడ్రస్సులో లేని వారి ఓట్లు అలాగే ఉండిపోయి తిరిగి మళ్ళీ ప్రస్తుతం విడుదల చేసిన ఓటర్ల జాబితాలో వచ్చాయని ఆధారాలు చూపుతున్న ఎవరూ పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అన్ని ఆధారాలతో లేఖలు రాసి పంపామన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు తప్పుల తడకగా ఉన్న ఓటర్ల జాబితాను పారదర్శక ఓటరు జాబితాగా తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గుండెను జాగ్రత్తగా కాపాడుకోవాలి

– ప్రముఖ కార్డియాలజిస్టు శివకృష్ణ

రేణిగుంట, నవంబరు 11 ప్రభాతవార్త:



మానవ శరీరంలో గుండె చాలా ప్రధానమైన భాగమని దానిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అమర ఆస్పత్రి ప్రముఖ గుండె వైద్యనిపుణులు డా. శివకృష్ణ వ్యాఖ్యనించారు. రేణిగుంట మండలం కరకంబాడి అమర ఆస్పత్రిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో ఇంట్రా వాస్కులర్ ఆల్ట్రా సౌండ్ అనే అత్యాధునిక పరికరంతో గత నెల రోజులుగా ఏడు మందికి చికిత్స అందించి ఆరోగ్యవంతులను చేశామన్నారు. ఐవీయూఎస్ పరికరం గుండె నాళాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుందన్నారు. తద్వారా రోగి గుండె స్థితిగతులను తెలుసుకుని ఎలాంటి వైద్యం చేయాలో నిర్ధారించడానికి వీలవుతుందన్నారు. ఈ పరికరం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ లాంటి మెట్రో సిటీల్లో ఉంటుందన్నారు. ఇంట్రా వాస్కులర్ అల్ట్రాసౌండ్ పరికరం రక్తనాళాలపనితీరు, కొలెస్ట్రాల్ నాళాలకు అడ్డుపడడాన్ని తెలియజేస్తుందన్నారు. హృదయ నాళాల్లో వేసిన స్టంట్ ఎలా పని చేస్తుందో పరికరం ద్వారా తెలుసుకోవచ్చున్నారు. అంతేకాకుండా వేసిన స్టంట్ ఎంత కాలం పని చేస్తుందో తెలుసుకునే అవకాశం ఉందన్నారు. చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ మాట్లాడుతూ చైర్మన్ డా. వరప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి, గౌరినేని రోగులకు వైద్య సేవ చేయడానికి ప్రత్యేక వైద్య బృందాన్ని నియమిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ నరసింహారావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో సిటి స్కాన్ ఏర్పాటు చేయండి

ఎంఎల్ఏకు వినతి

శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో సీటి స్కాన్‌ను ఏర్పాటు చేయాలని శనివారం జాతీయ వినియోగదారుల



హక్కుల కమిషన్,హెల్త్ అండ్ ఫుడ్ సేఫ్టీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ హరీష్‌రెడ్డి సారధ్యంలో సభ్యులు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి వినతి పత్రం అందించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన వంద పడకల ఏరియా ఆసుప్రతిని ఏర్పాటు చేసారన్నారు.ఇక్కడ శ్రీకాళహస్తి, వెంకటగిరి,సూళూరుపేట,సత్యవేడు నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేసారన్నారు.కానీ ఇక్కడ సీటి స్కాన్ లేనందువల్ల నిరుపేదలు పెట్టుబడులు పెట్టుకోలేక పోతున్నామన్నారు.ఆయనతో పాటు రాష్ట్ర వినియోగదారుల డెప్యూటీ చైర్మెన్లు కోటేశ్వరబాబు, వినుగొండ మాధురి, కో ఆర్డినేటర్ వెంకటకిషోర్, ఆర్టిఐ ఇన్‌చార్జి భరత్ కుమార్ నాయుడు స్టేట్ మెడికల్ ఆఫీసర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు. స్పందించిన శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ముఖ్య అధికారులతో చరవాణిలో చర్చించి వెంటనే తమ ఆసుపత్రికి సీటి స్కాన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

## చంద్రమోహన్‌కు శ్రీకాళహస్తిలో విడదీయలేని బంధం

శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంతో సినీ నటులు చంద్రమోహన్‌కు విడదీయలేని బంధం ఉందని టివి ఆర్టిస్ట్ తెలంగాణ మూవీ అసోసియేషన్ సభ్యుడు సాంబరషీద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ చంద్రమోహన్ కె.విశ్వనాధ్ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం షూటింగ్ శ్రీకాళహస్తిలో జరిగినపుడు ఆయన ఇక్కడ బస చేసారన్నారు. అంతేకాక పలుమార్లు ఆయన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో వెలసిన స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారన్నారు. చంద్రమోహన్ ఎంతో సాదాసీదాగా ఉండే మంచి మనిషి అన్నారు.ఆయనే సొంతంగా కారునడుపుకుంటూ వచ్చే వారన్నారు. ఎన్‌టిఆర్,శోభన్‌బాబు, మురళీమోహన్‌ల అడుగుజాడల్లో నడచిన మహానటుడు అన్నారు. ఆయన సుమారు వెయ్యి చిత్రాల్లో నటించారన్నారు.సినీ పరిశ్రమలో చంద్రబాబు హస్తవాసి గురించి ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. కొత్తగా 20 సంవత్సరాల క్రితం సినీ పరిశ్రమలో అడుగుపెట్టే హీరోయిన్‌లు చంద్రమోహన్‌తో నటించటానికి ఉత్సాహ పడే వారన్నారు.

## వైకాపాలోకి రజకసంఘ నాయకులు

శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో అధికార వైకాపా లోకి వలసల జోరు సాగుతుంది.ఇటీవల శాసనసభ్యుడు



బియ్యపుమధుసూధనరెడ్డి విస్తృతంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సహం చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో 22 వ వార్డుకు చెందిన రజక సంఘ నాయకులు చెంబేటి సురేష్, బాలాజి వారి అనుచరులు శనివారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.ఎంఎల్‌ఏ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రజకులకు ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమాల్లో డిష్ ధర్మయ్య, కంచిగురవయ్య, మాజీ కౌన్సిలర్ చిర్రినాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## సత్యవేడు నియోజకవర్గం ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

ఎంపిపి పద్మప్రియ, వైసిపి నాయకులు దామోదర్ రెడ్డి

వరదయ్యపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త



మండల ప్రజలకి, నియోజకవర్గం ప్రజలకి, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులందికి, సిఎం జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డికి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలంకి ఎంపిపి పద్మప్రియ, వైసిపి నాయకులు దామోదర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ప్రజల ముందుకి తీసుకెళ్తున్నామన్నారు. ప్రజల్లో కూడా అనూహ్యమైనటువంటి స్పందనని మేము చూస్తున్నామన్నారు.

## శని భగవానుడికి ప్రత్యేక అభిషేకాలు

పుత్తూరురూరల్, నవంబరు 11 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షిసమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా శని భగవానుడికి ప్రత్యేక అభిషేకాలు, అలాగే ఆలయంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి శ్రీ కామాక్షి దేవి ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం, మండల పరిధిలోని తొరూరు శివాలయం అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు.

## కృపావరమ్మకు ఘన సన్మానం

పుత్తూరురూరల్, నవంబరు 11 ప్రభాతవార్త:



విశ్రాంత ఉద్యోగుల పుత్తూరు శాఖలో కార్యదర్శిగా సేవలు కొనసాగించిన కృపావరమ్మ అనతి కాలంలోనే జిల్లా కార్యదర్శిగా ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం ఆమె సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. గౌరవాధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి, ఉద్యోగ రీత్యా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పని చేసి పదవీ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘంలో అంచెలంచెలుగా ఎదిగిన కృపావరమ్మ సన్మాన కార్యక్రమానికి గుణశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహిస్తూ కృపావరమ్మ అంకితభావంతో చేసే అలు పెరగని సేవ ప్రశంసనీయమన్నారు. ఇటీవల రాష్ట్ర ఖజానా సంచాలకులు ఆదేశాల మేరకు ఉప ఖజానా అధికారి నిర్వహించిన కో-ఆర్డినేషన్ సమావేశంలో మన సంఘం సభ్యుల సమస్యల మెమోరాండంను సమర్పించినట్లు అధ్యక్షుడు భాస్కర్‌రాజు తెలియజేశారు. సమావేశంలో కుప్పయ్య, రామలింగం, కృష్ణమనాయుడు, సుబ్రహ్మణ్యం, అరుణాచలం, నిర్మల, లలిత, సుశీల, రామమూర్తి, రామచంద్ర, రమేష్, వెంకటకృష్ణ, చంద్రశేఖర్, మార్టిన్, వేలు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యానికే పరిమితమైన చౌకదుకాణాలు

చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి చినబాబు

రామచంద్రాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త:



నాశిరకం బియ్యానికే చౌకదుకాణాలు పరిమితమయ్యాయని టిడిపి చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి చినబాబు అన్నారు. శనివారం కమ్మపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరిగి కరపత్రాలు పంచారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చౌకదుకాణాల ద్వారా కంది పప్పు, చక్కెర వంటి నిత్యవసరాలు సబ్సిడీపై అందించే వారన్నారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితే అని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తారని భరోసా కల్పించారు.

## బూత్‌ల పటిష్టత శక్తి ఇన్‌ఛార్జిలదే

తిరుపతి,నవంబర్11ప్రభాతవార్త:



తిరుపతి నియోజకవర్గంలో ప్రతి బూత్‌లో ఓటర్లు, పార్టీ పటిష్టత ఆయా బూత్‌ల శక్తి ఇన్‌ఛార్జిలదేనని బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, కల్యాణి, కవిత, చంద్రశేఖర్, నరేశ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి కోరారు. శనివారం తిరుపతిలోని బిజెపి కార్యాలయంలో మండల ఇన్‌ఛార్జి పెనుబాల చంద్రశేఖర్ ,అసెంబ్లీ కన్వీనర్ అజయకుమార్, అధికార ప్రతినిధి సామంచిశ్రీనివాస్ అధ్యక్షతన శక్తి ఇన్‌ఛార్జిల సమావేశం జరిగింది.

## బిజేపి మాటలు ప్రభుత్వం

మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

రేణిగుంట, నవంబర్ 11, ప్రభాతవార్త



బిజేపి ప్రభుత్వం మాటలు ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత చింతామోహన్ విమర్శించారు. రేణిగుంటలో శనివారం జరిగిన కార్యక్రమంలో చింతామోహన్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మన్మోహన్ సింగ్‌ను నిజాయితీ పరునిగా అభివర్ణించారు. ఇందిరా గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్నప్పుడు భారతదేశం అభివృద్ధి చెందిందన్నారు. దళితులను అంటరానితనం నుండి కాంగ్రెస్ పార్టీ కాపాడిందన్నారు. బిజేపి ప్రభుత్వంపై విమర్శాస్త్రాలు సంధించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విఆర్ రావణన్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I,(Old Name)MUNTAZBEGUM W/o MOHAMMAD ABDUL RAHIM BAIG changed My NAME IS (NEW NAME) MOHAMMAD MUNTAJ BEGUM W/O MOHA MMAD ABDUL RAHIM BAIG RESI DNo1-30-1/202 SRIDEVI STREET NZERPET TENALI GUNTUR DT AP MY PNO:H 98298429

# నేరాలపై పట్టణ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి / జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి



తిరుపతి క్రైం, నవంబర్ 11 ప్రభాతవార్త : తిరుపతి పట్టణంలో ఇటీవల కాలంలో జరిగిన నేరముల పై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 4వ తేది తిరుపతి అనంతవీధిలో ఒక వృద్ధురాలు ఒక్కరే ఇంటిలో తలుపులు తెరచి టివి చూస్తూ ఉన్న సమయంలో ఇద్దరు ఆగంతకులు ఇంటిలోకి ప్రవేశించి ఆమె నోరు మూసి ఒంటి పై ఉన్న బంగారు గాజులు, చైన్, ఉంగరములను దొంగిలించి, ఆమెను మరో రూమ్‌లో బందించి వెళ్ళాడు. అలాగే ఈ నెల 7వ తేది సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో ఒటేరులో కాపురం ఉన్న మహిళ తన ఇంటిలో చిన్న పిల్లలను ఉంచి ఇంటి తలుపులు తెరచి ఉంచి దుకాణంకు వెళ్ళినప్పుడు అదే సమయంలో ఇద్దరు యువకులు ఇంటి వద్దకు వచ్చి ఇంటిలో చదువుకుంటున్న చిన్న పిల్లలతో వారికి చదువు చెబుతామని అలాగే స్కూల్ బ్యాగ్‌లు కావాలా అని అడిగి వారితో చనువుగా మాట్లాడి ఇంట్లో ముఖం కడుగు కుంటామని చెప్పి రూమ్‌లోకి వెళ్లి బీరువాకే ఉండిన తాళం చెవితో బీరువాను తెరచి సుమారు 500 గ్రాముల బంగారు నగలు దొంగలించుకుని వెళ్ళారు. పై రెండు దొంగతనములు జరిగిన పద్ధతిని పరిశీలించి తిరుపతి పట్టణ ప్రజలకు పాటించాలని తెలిపారు. బంగారు నగలు, డబ్బులు వీలు అయినంత వరకు బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలని, మీరు బయట ఊర్లకు వెళ్లాల్సి వస్తే వాటిని మీకు బాగా తెలిసిన, నమ్మదగిన వారి వద్ద పెట్టి వెళ్లాలన్నారు. మీరు బయట ఊర్లకు వెళ్లవల్సి వస్తే సంబంధిత పోలీస్‌కి తెలియజసి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ద్వారా మీ ఇంటిలో కెమెరాను పెట్టించుకో వాలన్నారు. మీరు తిరిగి వచ్చు వరకు వారి పర్యావేక్షణ నిరంతరం ఉంటుందన్నారు. ఇంటికి సిసి కెమెరాలు పెట్టించుకుంటే మంచిదన్నారు. అలాగే వీధిలోని వారందరు కూడా మాట్లాడుకుని వీధిలోని సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమానితుల కదలికలు తెలియవచ్చిన వెంటనే మాకు తెలియపరచాలన్నారు. చెప్పిన వారి వివరాలు అన్ని గోప్యంగా ఉంచబడును. వయసు మళ్లిన మహిళలను, వృద్ధులను ఒంటరిగా ఇంటిలో పెట్టి వెళ్లకూడదన్నారు. దాన్ని అదునుగా తీసుకుని నేరాలకు పాల్పడతారు. వీలైనంత వరకు వారిని ఒంటరిగా ఉంచకుంటే మంచిదన్నారు. ప్రజలందరూ తప్పకుండా సూచనలను పాటించాలని కోరారు.

## ఖాళీ పోస్టులకు భర్తీకి సత్వరం నోటిఫికేషన్

### - గాంధీ విగ్రహం ఎదుట తెలుగు యువత, జనసేన ఆధ్వర్యంలో నిరసన



చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త: జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు ఖాళీ పోస్టుల భర్తీకి సత్వరం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కాజూరు రాజేష్ ఆధ్వర్యంలో తెలుగు యువత, జనసేన నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కాజూరు రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఒక్క నోటిఫికేషన్ సైతం విడుదల చేయలేదని ఆరోపించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసే ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ ఊసే ఎత్తలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మంజూష్, యువరాజ్, నవీన్, రామ్‌ప్రసాద్, గౌస్, విజయ్, సాయి, జనసైనికులు యశ్వంత్, సంతోష్, లోచన్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రసోక్తంగా కమలాంజనేయస్వామికి ఆకుపూజ



చౌడేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త : స్థానిక కమలాంజనేయ స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ఆకుపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానార్చకుడు వశిష్టాచార్యులచే ఉదయాన్నే స్వామివారికి విశేషాభిషేకం, ఆకులతో అలంకరణగావించారు. భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## ఆధ్యాత్మిక పుస్తకాలు ఆవిష్కరణ



తిరుపతి/తిరుచానూరు,నవంబర్11ప్రభాతవార్త: తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం పెద్దశేషవాహన సేవలో పలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆవిష్కరించారు. తాళ్ళపాక పదకవుల సంకీర్తనలు పుస్తకాన్ని ఆచార్య కె.సర్వోత్తమరావు భక్తలోకానికి అందించారు. డాక్టర్ గిరిధర్‌బోరె రచించిన భగవద్గీత వివృత్తివ్యాఖ్య పుస్తకాన్ని,విద్యావిలాసమ్ పుస్తకాలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, రచయితలు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి రెండు లక్షలు విరాళం



కాణిపాకం, నవంబర్ 11 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు రెండు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తవణంపల్లె మండలం కె.పట్నంకు చెందిన టి.రాజశేఖర్‌రెడ్డి అనే భక్తుడు 1,02,320 రూపాయలను విరాళంగా అందజేశారు. అలాగే బెంగుళూరుకు చెందిన కునాల్ గౌడ్ అనే భక్తుడు 1,00,501 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ విఘ్నేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అంతరరాష్ట్ర చైన్ స్నాచర్ ఆట కట్టించిన రైల్వే పోలీసులు

### 150 గ్రాముల బంగారం చైన్లు, 3 వేల రూపాయల నగదు స్వాధీనం



రేణిగుంట, నవంబరు 11 ప్రభాతవార్త: రేణిగుంట జీఆర్పీ, ఆర్పీఎఫ్(సీబీఐ) బృందాలు చాకచక్యంగా వలపన్ని రైళ్ళలో దొంగతనాలకు పాల్పడుతున్న మహా రాష్ట్ర ముంబైకి చెందిన అంతర రాష్ట్ర చైన్ స్నాచర్ షేక్ అన్వర్‌ను శనివారం అదుపులోకి తీసుకుని అతని వద్ద సుమారు 150 గ్రాముల ఐదు బంగారు చైన్లు, మూడు వేల రూపాయల నగదు ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. చాలా కాలంగా అన్వర్ తిరుపతి-రేణిగుంట రైల్వేస్టేషన్ల మధ్య రైళ్ళలో దొంగతనాలు చేసేవాడు. నిందితుడి ఆట కట్టించడానికి గుంతకల్ రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు తిరుపతి డీఎస్పీ షాను సూచనలతో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడిని పట్టుకోవడానికి వేట ప్రారంభించారు. ఈ క్రమంలో నిందితుడిని రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ వద్ద పట్టుకున్నారు. తమదైన శైలిలో పోలీసులు విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. తిరుపతి, రేణిగుంట రైల్వే పోలీస్‌స్టేషన్‌ల్లో పలు కేసులు నమోదు అయినట్టు తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందితుని నుంచి 150 గ్రాముల ఐదు బంగారు చైన్లు, 3 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబరచిన రేణిగుంట రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేంద్రకుమార్, ఎస్ఐ అనిల్‌కుమార్, తిరుపతి రైల్వే సీఐ హేమ సుందర్‌రావు, ఎస్ఐ ధర్మేంద్రరాజు, సిబ్బంది, ఆర్పీఎఫ్ అంకబాబు, సీఐబీ అంజిబాబు, సుధాకర్‌లను రైల్వే ఉన్నతాధికారులు అభినందించారు.

## పండగ సందడిలో జనం.. దుకాణాలు కిటకిట



కుప్పం/శాంతిపురం, నవంబర్ 11 ప్రభాతవార్త : దీపావళి పండగను పురస్కరించుకుని కుప్పం పట్టణం, శాంతిపురం మండల కేంద్రం జనంతో కిటకిటలాడాయి. పండగ సామగ్రి కొనుగోలుకు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు చేరుకోవడంతో సందడిగా కన్పించింది. పండగకు అవసరమైన బెల్లం, ఇతర సరుకుల కొనుగోళ్లకు జనం ఎగబాకారు. ఇక టపాకాయల దుకాణాలు అయితే కిటకిటలాడుతూ కన్పించాయి. గతేడాదితో పోల్చితే ఈసారి టపాకాయల ధరలు కొంచెం పెరిగాయి. అయితే కూడా జనం పండగను ఉత్సాహంగా జరుపుకునేందుకు టపాకాయల కొనుగోళ్లకు ఉత్సాహం చూపారు.

## నటుడు చంద్రమోహన్ మృతికి...కళాకారుల సంతాపం



తిరుపతి,నవంబర్11ప్రభాతవార్త: సీనియర్ సినీనటుడు....తెలుగుచిత్రపరిశ్రమకు ప్రత్యేకత తీసుకువచ్చిన చంద్రమోహన్ ఆకస్మిక మృతికి రాయలసీమ రంగస్థలి నివాళులర్పించింది. శనివారం ఉదయం రంగస్థలి కార్యాలయంలో చంద్రమోహన్ చిత్రపటం ఉంచి గుండాల గోపీనాథరెడ్డి ,కెఎన్ రాజా, సుబ్రమణ్యంరెడ్డి, విజయకుమార్ పుష్పాంజలి ఘటించారు.

## తిరుచానూరులో పెద్ద శేషవాహనంపై...

# విహరించిన పద్మావతి అమ్మవారు











## వివాహిత ఆత్మహత్య!

కుప్పంరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త : కుప్పం మున్సిపల్ పరిధి ఎన్టీఆర్ కాలనీలో ఓ వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. ఎన్టీఆర్ కాలనీకి చెందిన నవాజ్‌కు శాంతిపురం మండలం సోగడబళ్లకు చెందిన ఫిజా(21)తో పెద్దలు వివాహం చేయించారు. అయితే శుక్రవారం రాత్రి ఫిజా అత్తవారింట్లోనే ఉరేసుకుని మృతి చెందిందన్నారు. కాగా తమ కుమార్తెను ఆమె భర్త, అత్తింటివారే హతమార్చి ఉంటారని మృతురాలి కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్టీఆర్ కాలనీకి పెద్ద ఎత్తున చేరుకున్నారు. సమాచారం అందుకున్న అర్బన్ సిఐ శ్రీధర్, సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని మృతురాలి కుటుంబీకులకు నచ్చజెప్పారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా మృతురాలు గర్భవతి అని తెలిసింది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నవాజ్ కుటుంబీకులపై పోలీసులు వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## భక్తి శ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు



రామచంద్రాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త: రాయలచెరువు సమీపంలోని ఛాయాపురంలో వెలసియున్న శ్రీశనైశ్చరాలయంలో శనివారం భక్తి శ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉంగరాల సుబ్రమణ్యశర్మ వేదమంత్రోచ్ఛారణల నడుమ స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, గోపూజ నిర్వహించారు. ఏలినాటి శని, అష్టమ శని నివారణకు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వెలసియున్న శ్రీ ఆంజనేయ స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. శనిదోష నివారణకు విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మకర్త అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఏడురకాల పూలమాలలతో పద్మావతికి స్నపనం

తిరుపతి/తిరుచానూరు, నవంబర్11ప్రభాతవార్త: పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో శనివారం మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవమూర్తికి విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆలయంలోని కృష్ణస్వామి ముఖమండపంలో





ప్రత్యేకంగా ఫలపుష్పాలతో అలంకరించిన మండపంలో పాంచరాత్ర ఆగమశాస్త్రంగా ఈ వేడుక వైభవంగా జరిగింది. కంకణభట్టర్ మణికంఠస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె,కొబ్బరినీళ్ళు, చందనంతో స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్రదార,సహస్రధార, మహాకుంభాభిషుకాలను జరిపించారు. తొలిస్నపనతిరుమంజనానికి తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీప్రశ్న సంహిత మంత్రాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కోక్రతువులో ఒక మాల లెక్కన ఏడు రకాల మాలలు అమ్మవారికి అలంకరించారు. కృష్ణస్వామి ముఖమండపాన్ని వివిధ రకాల సాంప్రదాయ పుష్పాలు, కట్‌ఫ్లవర్స్,అపురూపమైన పుష్పాలు, యాపిల్, ద్రాక్ష,ఆస్ట్రేలియా ఆరంజ్ తదితర ఫలాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి



శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వామి అమ్మవార్లను శనివారం హైకోర్టు జడ్జి సుమతి జగడం దర్శించుకున్నారు.ఆమెకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం ఏర్పాటు చేసారు.ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్ వారి సిబ్బంది పర్యవేక్షించారు.ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆమెకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు అందించారు. బందోబస్తును వన్‌టౌన్ సిఐ అంజూయాదవ్ పర్యవేక్షించారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

### - అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారు
### - మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



ఓజిలి, నవంబర్ 11 ప్రభాతవార్త : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం ఓజిలి మండలం సగుటూరు పంచాయతీలో భవిష్యత్‌కు గ్యారెంటీ బాబు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరిగిపోతోందని చెప్పారు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డిని ఓటు అనే ఆయుధంతో తిరిగి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. గత నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా, పేకాట క్లబ్‌లు, భూ మాఫియా, దౌర్జన్యాలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దకినకందని ఆరోపించారు.

2024లో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆరు సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో ప్రవేశపెట్టారని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధనయత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా వస్తే గాని యువత భవితకు దిశానిర్దేశం జరగదన్నారు. గతంలో దళితవాడల అభివృద్ధికి కేటాయించిన ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలు పక్కదారి పట్టాయన్నారు. అపారమైన సహజ వనరులు కలిగిన మన రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయకుమార్‌నాయుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖలీల్, ప్రకాష్‌నాయుడు, నారాయణరెడ్డి, పురుషోత్తం రాజు, సుబ్రహ్మణయంరాజు, తిరుపతి టీడీపీ యువత ఉపాధ్యక్షులు సుధీర్, వేణు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




